ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు

దేవరకద్ర/దేవరకద్ర రూరల్(కౌకుంట్ల)/ భూత్పూర్/మక్తల్ టౌన్/నర్వ/కృష్ణ, మార్చి 30 : దేవరకద్ర మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రంలో శనివారం పది పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి జయశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పది పరీక్షలు శనివారంతో ముగిసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని మూడు పరీక్షకేంద్రాల్లో మొత్తం 711 మంది విద్యార్థులకు గానూ ఇద్దరు విద్యార్థులు పరీక్షలు హాజరు కాలేదన్నారు. పదో తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థులు సంతోషంగా ఇంటిబాటపట్టారు. అలాగే కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 112 మంది విద్యార్థులకు

దేవరకద్ర: ప రీక్షరా సి బయటికి వస్తున్న విద్యార్థులు

గానూ మొత్తం శాతం హాజరయ్యారు. చిన్నచింతకుంట మండలం, చింతకుంటలోని జెడ్పీహెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో 282 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అలాగే వడ్డెమాన్ పరీక్ష కేంద్రంలో 195 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆయా పరీక్ష కేంద్రాల అధికారులు పేర్కొన్నారు. భూత్పూర్ మండల వ్యాప్తంగా రెండు కేంద్రాల్లో 502మంది విద్యార్థులకు గానూ 501 విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. అలాగే మక్తల్‌లో 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, 1,281 మందికి గానూ 1,276 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈవో వెంకటయ్య తెలిపారు. నర్వ మండలంలోని నర్వ ఉన్నత పాఠశాల, కస్తుర్బాగాంధీ గురుకుల పాఠశాల, పెద్దకడ్మూర్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో 506 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, పెద్దకడ్మూర్ కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు హాజరుకాలేదని సీఎస్ రాజేశ్ తెలిపారు.

కృష్ణ మండల కేంద్రంలో శనివారం సాంఘికశాస్త్రం పేపర్‌కు విద్యార్థులు పందశాతం హాజరయ్యారని అధికారు లు తెలిపారు.

నారాయణపేట జిల్లాలో..

నారాయణపేట రూరల్, మార్చి 30 : పదోత రగతి పరీక్షలు శనివారం ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 7,678 మందికి గానూ 7,654మంది విద్యార్థులు పరీక్ష రాశారు. 24 మంది గైర్హాజరయ్యారు. డీఈవో అబ్దుల్‌గని, ఏసీజీఈ రమేశ్‌శెట్టి నాలుగు పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 12 పరీ క్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, మార్చి 30: మండలంలోని జెడ్పీ బాలుర, బాలికల, పులిమామిడి జెడ్పీహెచ్ఎస్‌లతోపాటు కస్తుర్బాగాంధీ గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాల్లో శనివారం నిర్వహించిన పరీక్షకు 490 మంది విద్యార్థు లు హాజరయ్యారని ఎంఈవో వెంకటయ్య తెలిపారు.

ప్రతిపక్ష నాయకుడిలా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి

- బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మాట్లాడుతున్న బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

ఊట్కూర్/ మాగనూరు, మార్చి 30: ముఖ్యమంత్రిననేది మరిచి, ప్రతిపక్ష నాయకుడిలా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. శనివారం ఆమె ఊట్కూర్, మాగనూరు మండల కేంద్రాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. జనాలను మోసం చేయడంలో ఆయన దిట్ట అని విమర్శించారు. వారు ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలే బుద్ధి చెప్తారని ఎద్దేవా చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పాలమూరు జిల్లాతో పాటు మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దేశం కోసం మోదీ.. పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదాన్ని కార్యకర్తలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీ గెలుపునకు కృషి చేయాలని చెప్పారు. బీజేపీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలు అమలు చేయడంలేదన్నారు. టీడీపీ నుంచి మంత్రిగా కొడంగల్ అభివృద్ధి తన హయాంలోనే జరిగిందన్నారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, ఇతర ప్రాజెక్టల కోసం గద్వాల నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశానని, నాడే తాను పట్టుబట్టకపోతే పాలమూరు సర్వే జీవో వచ్చేది కాదన్నారు. నేడు పాలమూరు ప్రజలకు సాగు, తాగునీరు అందడం తన ఘనతే అన్నారు. పాలమూరు బిడ్డగా పదవులు ఉన్నా, లేకపోయినా పాలమూరు ప్రజలతోనే తాను ఉన్నానని, తనను ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. కృష్ణా, మక్తల్ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, భాస్కర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు రమేశ్, కృష్ణయ్యగౌడ్, ఆశప్ప, హన్మంతు, కిరణ్, బాల్‌రాం రెడ్డి, సోమశేఖర్‌గౌడ్, శ్యామలమ్మ, శ్రీనివాస్, సురేశ్ పాల్గొన్నారు.

నిరుద్యోగంపై చర్చకు సిద్ధమా?

- డీకే అరుణకు టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి సవాల్

సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 30: ప్రధాని నరేంద్రమోదీ పాలనను చూసి ఓట్లు వేయండని కోరుతున్న స్థానిక బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు, దేశంలోని నిరుద్యోగంపై చర్చకు సిద్ధమా అని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలోని నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్, ఐహెచ్‌డీ నివేదిక ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో 83శాతం, పట్టణాల్లో 17శాతం నిరుద్యోగం పెరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను కాపాడి, ఉద్యోగాలు కల్పిస్తే, ఇప్పటి కేంద్ర సర్కార్ వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. ఆర్డీఎస్, తుమ్మిళ్లకు నీళ్లరాకుండా చేసే కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తే బీజేపీ అభ్యర్థి ఎందుకు మాట్లాడలేదన్నారు. నారాయణపేట జిల్లాకు సైనిక్ స్కూల్ మంజూరై వెనక్కిపోతే ఇప్పటి అభ్యర్థి అప్పట్లో ఎమ్మెల్యేగా ఉండి కూడా దీనిపై స్పందించలేదన్నారు. సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం


జడ్చర్ల న్యాయమూర్తి ముదస్తను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

జడ్చర్ల, మార్చి 30: జడ్చర్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. అధ్యక్షుడు జంగయ్య అధ్యక్షత వహించగా జడ్చర్ల కోర్టు న్యాయమూర్తులను బార్‌అసోసియేషన్ సభ్యులు శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం న్యాయమూర్తులు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు కోర్టు సమస్యలపై దృష్టి సారించాలని, త్వరగా పరిష్కరించాలని చెప్పారు. నూతన అధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదుల సలహాలు, సూచనలతో అసోసియేషన్‌ను అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బి.యాదిరెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌గౌడ్, రాములు, శ్రీశైలం, రఘు, హఫీస, శ్రీనివాస్, అమీనుద్దీన్, న్యాయవాదులు మోహన్‌రావు, తిరుపతి, భాస్కర్‌రెడ్డి, శంకరాచారి ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Badepally కి చెందిన Md. Akram S/o Md. Ghouse, aged 29 years, Occ: Business, R/o H.No. 1-47, SVP Nagar, Near Railway station, Badepally, Jadcherla Mandal, Mahabubnagar Dist. ... **Applicant/ borrower,** Mohammed Ghouse S/o Mohammad Mainuddin, aged 59 years, Occ: Pvt. Employee, R/o H.No.1-47, SVP Nagar, Near Railway Station, Badepally, Jadcherla Mandal, Mahabub nagar Dist. ..**Co-Applicant/Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేయుచున్నారు. ఇచ్చి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇచ్చి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Schedule-1: Residential house plot No.271 an extent 120 Sq.yards, (100.33Sq.meters) in Sy.No.759/A, 759/AA, 759/E, 759/Vu, situated within the limits of Teachers Colony Phase-2, Nasrullabad G.P. Jadcherla Mandal, Mahabubnagar Dist., **Bounded by: East :** 25 Ft. road, **West:** Plot No.280, **North:** Plot No.272, **South:** Plot No.270.

Schedule-2: Residential house plot No.270 an extent 120 Sq.yards, (100.33 Sq.meters) in Sy.No.759/A, 759/AA, 759/E, 759/Vu, situated within the limits of Teachers colony Phase-2, Nasrullabad G.P. Jadcherla Mandal, Mahabubnagar Dist., **Bounded by: East :** 25 Ft. road, **West:** Plot No.281, **North:** Plot No.271, **South:** Plot No.269.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Vinobhanagar కి చెందిన V. Balraju S/o V. Kistappa, aged 40 years, Occ: Business, R/o H.No.8-1-106/A/43, Vinobhanagar, Shaikpet, Golkonda, Hyderabad .. **Applicant/ borrower,** V. Aruna Jyothi W/o V. Balraju, aged 33 years, Occ: House wife, R/o H.No.8-1-106/A/43, Vinobhanagar, Shaikpet, Golkonda, Hyderabad .. **Co-Applicant/Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇచ్చి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇచ్చి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కులుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇచ్చి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

Residential house plot No.58 an extent 193.33 Sq.Yards, in Sy.No.672/Voo/Vu, situated within the limits of Marikal Village and Mandal, Narayanpet Dist., **Bounded by: East :** 20 Ft. wide road, & 18 Ft. wide Road, **West:** 18 Ft.wide Road, **North:** Plot No.59, **South:** Plot No.57.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

- ప్రజలు క్లాత్, జూట్ బ్యాగులే వాడాలి
- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 30 : ప్లాస్టిక్ రహిత పట్టణంగా మహబూబ్‌నగర్ పురపాలికను తీర్చిదిద్దుదామని, ప్రతి ఒక్కరూ క్లాత్, జూట్ బ్యాగ్‌లు వాడాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. శనివారం ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో మార్పు అనే అంశంపై ఎకో క్లబ్ విద్యార్థులు కళాజాత, నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జరిమానా విధించాలన్నారు. అందులో భాగంగా పురపాలిక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా జూట్, క్లాత్ బ్యాగులు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 30వరకు కళాప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

వీరన్నపేటలో పర్యటన

జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలో శనివారం అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పర్యటించారు. తాగునీటి సరఫరా ఎలా ఉందంటూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్య ఉంటే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ప్రజలు ఫిర్యాదు చేస్తే వెంటనే అధికారులు స్పందించాలని, సమస్య వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పారిశుధ్య విభాగ అధికారులు వజ్రకుమార్ రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరన్నపేటలో మహిళలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

పండుగలు ఐక్యతకు ప్రతీకలు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్‌టౌన్, మార్చి 30: పండుగలు ఐక్యతకు ప్రతీకలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం టీడీగుట్టలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎన్పీ వెంకటేశ్ నివాసంలో ముస్లింకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థి వంశీ చంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

మాగనూరు, మార్చి 30 : ఉన్నతి ప్రోగ్రాంలో భాగంగా మాగనూరు మహిళా సమాఖ్య కార్యాలయంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా డీఆర్డీవో రాజేశ్వరి శనివారం ప్రారంభించారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్న మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండలాల మహిళా లబ్ధిదారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ , డీపీఎం మాసన్న, ఏపీఎంస్ వనిత కుమారి, బస్వరాజ్, ఏపీవోస్ చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలకు చేసిన సేవలు గుర్తుండిపోతాయి

జెడ్పీ సీఈవో శైలజను సన్మానిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 30: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీకాలంలో ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. శనివారం పట్టణ శివారులోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జెడ్పీ సీఈవో శైలజ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ఆరు నెలల కిందట నల్లగొండ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చి సీఈవోగా చిత్తశుద్ధితో సేవలందించారన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో గ్రీవెన్స్ కమిటీలో పారదర్శకంగా విధులు నిర్వర్తించారన్నారని అభినందించారు. జెడ్పీ సీఈవో శైలజ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, అధికారులు తీసుకునే జీతానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీహర్ష అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సీఈవో దంపతులను శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి కృష్ణమాచారి, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి కన్యాకుమారి, డీఆర్డీవో రాజేశ్వరి, డీపీవో అనిత, డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీడబ్ల్యూవో నర్సింహ పాల్గొన్నారు.

శుద్ధ వ్యర్థాలపై అవగాహన ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

పాలమూరు, మార్చి 30: జాతీయ స్థాయి బయోఫెస్ట్ కార్యశాల కార్యక్రమంలో భాగంగా శనివారం అంతర్జాతీయ శుద్ధ వ్యర్థాల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వ్యర్థ పదార్థాల నిర్వహణను పెంపొందించడం–ప్రాముఖ్యత, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో స్థిరమైన వినియోగం, ఉత్పత్తి విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

నారాయణపేట టౌన్, మార్చి 30: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగ్గా హెల్మెట్ ధరించాలని జిల్లా రవాణాశాఖ అధికారి మేఘాగాంధీ అన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్‌కు సంబంధించిన ధ్రువపత్రాలు తమ వెంట ఉంచుకోవాలన్నారు.

టీజీ కోడ్‌తో 308 వాహనాల రిజిస్ట్రేషన్లు..

జిల్లాలో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు టీజీ కోడ్ వాహనాలను రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ఈనెల 15నుంచి 29వరకు మొత్తం 308 వాహనాలు టీజీ కోడ్‌తో రిజిస్ట్రేషన్లు చేశామన్నారు.

రవాణా శాఖకు మొత్తం రూ.4,95, 050 ఆదాయం సమకూరిందని తెలిపారు.

షీటీమ్స్‌తో భరోసా

నారాయణపేట, మార్చి 30: షీ టీమ్స్‌తో మహిళలు, బాలికలకు భరోసా ఏర్పడుతుందని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనా, ఈవ్ టీజింగ్ జరిగినా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. షీటీమ్ బృందాలు విద్యాసంస్థలు, రద్దీ ప్రదేశాలలో ర్యాగింగ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సాంఘిక దురాచారాలను వీడాలి

నవాబ్‌పేట, మార్చి30 : సాంఘిక దురాచారాలను వీడినప్పుడే గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతాయని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని దొడ్డిపల్లిలో శనివరాం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ఐ కిరణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో కులమతాలకతీతంగా అందరూ కలిసి ఉండాలని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఆర్ఐ గాయత్రి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశించినా అందని సర్వే రిపోర్ట్

మరికల్, మార్చి 30: మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 1లోని 30గుంటల భూమిని శనివారం నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల సర్వేయర్ సర్వే చేశారు. గతంలో ఈ భూమి సర్వే చేసి 30 గుంటలు ఉన్నట్లు రిపోర్టు ఇవ్వడంతో, ఈ భూమిని అప్పటి అధికారులు ఆర్డీసీ అధికారులకు ఇచ్చారు. గ్రామంలోని ఆఖిలపక్ష నాయకులు మాత్రం ఆ భూమిలో రైతుబజార్ ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలో తీర్మానం చేశారు. ఇటీవల ఈ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారని తాసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష నాయకులు ధర్నా చేశారు. అందుకు స్పందించిన కలెక్టర్ సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని తాసీల్దార్‌ను ఆదేశించడంతో, అఖిలపక్ష నాయకులు సమక్షంలో మండల సర్వేయర్ భూమిని సర్వే చేశారు. సర్వే రిపోర్టును సాయంత్రం వరకు కూడా తాసీల్దార్‌కు ఇవ్వకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ విషయమై తాసీల్దార్ సునీతను సంప్రదించగా సాయంత్రం వరకు కూడా సర్వే రిపోర్టు రాలేదని చెప్పారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

యువకులకు అవగాహన కల్పిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బలరాం

మక్తల్ టౌన్, మార్చి 30: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ బలరాం అన్నారు. శనివారం మక్తల్ పోలీస్ స్టేషన్‌లో పట్టణంలోని యువకులకు, డ్రైవర్లకు మత్తుపదార్థాల వాడకంపై హెడ్ కానిస్టేబుల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలైతే మానసిక, శారీరక, ఆర్థిక సమస్యలు తలెత్తుతాయన్నారు. భవిష్యత్ లేకుండా పోతుందని చెప్పారు. యువకులు సన్మార్గంలో నడిచినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని, ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లింకులు ఓపెన్ చేయకూడదని, ఆన్‌లైన్ రుణాలు, బెట్టింగులతో పెద్ద సమస్యల్లో చిక్కుకుంటారని వివరించారు. ఎవరైనా మోసపూరిత సైబర్ నేరగాళ్లు కాల్ చేస్తే వెంటనే 1930, 100 డయల్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ నరేశ్, మనోహర్, హోంగార్డ్ శ్రీహరి తదితరులు ఉన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలి

భూత్పూర్, మార్చి 30 : సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలని సింగిల్ విండో వైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి కోరారు. శనివారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సర్వసభ్య సమావేశం తన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం నుంచి రుణం తీసుకున్న రైతులు సంఘానికి తప్పనిసరిగా రుణాలను సకాలంలో చెల్లించాలని ఆయన సూచించారు. 1-04-2024నుంచి రైతుల నుంచి రుణాలను వసూలు చేసే బాధ్యత సంఘం తీసుకోవాలని తీర్మానం చేశారు. ఇందుకు సభ్యులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఈవో రత్నయ్య, డైరెక్టర్లు రాములు, ఆశన్న, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల

జడ్చర్లటౌన్, మార్చి30: భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..దేశాన్ని కాపాడుకుందాం అని సామాజికసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జడ్చర్లలోని మండల మానవ వనరుల కేంద్రం ఆవరణలో సామాజిక సంఘాల నాయకులు రాజ్యాంగ పరిరక్షణ సమితి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య అధ్యక్షతన సామాజిక సంఘాల నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్న బీజేపీని వచ్చే ఎన్నికల్లో అన్నివర్గాల ప్రజలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజ్యాంగ పరిక్షణ సమితి కన్వీనర్ అంజన్న, ఎంఆర్జేఏసీ కన్వీనర్ హనీఫ్‌అహ్మద్, టీఎస్ టీయూ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి ఖలీల్, రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య, స్కూల్ స్వీపర్ల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టన్న, భారత్ జోడో అభియాన్ నాయకులు రిజ్వాన్, ఫకీర్ హక్కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జడ్చర్లటౌన్, మార్చి 30: మండలంలోని ఆల్వాన్‌పల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహేశ్(30) మృతిచెందాడని జడ్చర్ల పోలీసులు తెలిపారు. మిడ్జిల్ మండలంలోని అయ్యవారిపల్లికి చెందిన మహేశ్ శుక